



# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A++' Grade

ISO 2001:2015 Certified



aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్ : 0891-2844000



JANUARY 14 - 20, 2024

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. M.James Stephen

సంపుటి : 2 | సంచిక : 101 | పేజీలు : 12




## మరోసారి ఆయనే ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీ

## గత నాలుగేళ్ల అభివృద్ధికి పట్టం కట్టిన రాష్ట్ర ప్రభుత్వం

## కీలకంగా నిలిచిన ఏయూ విజనరీ డవలప్‌మెంట్,

## భవిష్యత్ ప్రాజెక్టులు, నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్ సాధన

## ప్రభుత్వ నిర్ణయంపై వర్సిటీ వ్యాప్తంగా హర్షాతిరేకాలు

## " థ్యాంక్యూ సీఎం సార్.. వీ లవ్ వీసీ సార్ "

## అంటూ వర్సిటీ విద్యార్థులు హర్షాతిరేకాలు

# ప్రసాదరెడ్డికే పట్టం..!








వివరాలు 2వ పేజీలో..

## కార్పొరేట్‌కు దీటుగా ఏయూ అభివృద్ధే లక్ష్యం

వివరాలు 9లో

## మా మాట

వీసీగా నియామకం..

4 ఏళ్ల వర్సిటీ అభివృద్ధి..

వర్సిటీపై ఎల్లో మీడియా దుష్ప్రచారం

వీసీ, రిజిస్ట్రార్ల విజనరీ కాంబినేషన్‌పై

వివరాలు 5,6లో

## ఊపిరి పోసుకున్నా.. ఆంధ్ర విశ్వవిద్యాలయం

వివరాలు 3లో


## విద్యార్థులు, ఉద్యోగుల్లో ఆనందోత్సాహం

వివరాలు 8లో

# ప్రసాదరెడ్డికే పట్టం..!




వీసీ సమక్షంలో థ్యాంక్యూ సీఎం సార్ అంటూ పోస్టర్స్ ప్రదర్శిస్తున్న పరిశోధక విద్యార్థులు



**చారిత్రక ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకులపతిగా రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డిని నియమించింది. ఈ మేరకు ఇటీవల రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వ్యూలు జారీచేయడంతో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. గత నాలుగు సంవత్సరాలుగా వీసీగా ఆయన ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని అభివృద్ధిపథంలో ముందుకు నడిపించిన తీరు., వర్సిటీ అభివృద్ధికి రూపొందించిన భవిష్యత్ ప్రాజెక్టులు దృష్ట్యా ఏయూను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో మరోసారి వీసీగా ప్రభుత్వం ఆయనకు పట్టం కట్టింది.**

**ఏయూ న్యూస్, జనవరి:** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విశ్వవిద్యాల అభివృద్ధిపై నిర్ధేశించిన భవిష్యత్ కార్యచరణ, అభ్యోన్నతి దిశగా అనునిత్యం కృషి చేసిన ఆచార్య ప్రసాదరెడ్డి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం 2వ సారి ఆయన్నే ఏయూ ఉపకులపతిగా నియమించింది.

ఈ నేపథ్యంలో ఆచార్య ప్రసాదరెడ్డికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, రెక్టార్ ఆచార్య కె. సమత ఓస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపల్స్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ఆచార్య జి.శశిభూషణరావు, ఆచార్య వై.రాజేంద్ర ప్రసాద్, ఆచార్య శోభశ్రీ, ఆచార్య విజయలక్ష్మీ, ఆచార్య నరసింహారావు, ఆచార్య భట్టిలతో పాటు వర్సిటీ డీన్లు, డైరెక్టర్లు, వార్డెన్లు, విభాగాధిపతులు, ఉన్నతాధికారులు ఆయనకు అభినందనలు తెలిపారు.

వీసీగా ఆచార్య ప్రసాదరెడ్డి వర్సిటీ రూపురేఖలను పూర్తిస్థాయిలో మార్పు చేస్తూ అందించిన సేవలు వర్సిటీ ప్రగతికే తలమానికంగా నిలిచాయి. విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, స్టార్టప్, ఇంక్యుబేషన్ కేంద్రాలను నెలకొల్పడం, చైర్ ప్రొఫెసర్‌ల ద్వారా విద్యార్థుల పారిశ్రామిక అనుసంధానం. భవిష్యత్ విజన్‌తో వైవిధ్యమైన ప్రాజెక్టులతో ఏయూకు నూతన జవసత్వాలను అందించిన ఆయని పనితీరే 2వ సారి వీసీగా నియమకం అవ్వడానికి బాటలు వేసింది. దీంతో పాటు నాక్‌లో ఏయూకు నాక్ ఏ ప్లస్ ప్లస్ (3.74 సిజిపిఏ తో) గ్రేడ్ అందించడం వెనుక ఆచార్య ప్రసాదరెడ్డి దార్శినికమైన విజనరీ, టీమ్ వర్కు దాగివున్నాయి. ఈ ర్యాంకు సాధనతో ఆంధ్రవిశ్వవిద్యాలయం పేరు జాతీయ స్థాయిలో మారుమోగింది. జాతీయ స్థాయిలో ఘనత సాధించి జాతీయ స్థాయిలో టాప్ 3 విశ్వవిద్యాలయాల సరసన నిలిచి ఏయూ రాష్ట్రానికే గర్వకారణంగా నిలచింది.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అభివృద్ధి చేసిన స్టార్టప్ ఇంక్యుబేషన్ కేంద్రాలు ఆ హబ్, ఎలిమెంట్, ఫుట్ టెక్నాలజీ, జెనిటిక్ రీసెర్చ్, ఏయూ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ వంటివి నెలకొల్పి ఏయూకు జాతీయ స్థాయిలో పేరు తెచ్చిపెట్టడంతో పాటు వర్సిటీ వర్గాలు, విద్యావేత్తలు మన్ననలు అందుకున్నారు. ఏయూ చరిత్రలో తొలిసారి వర్సిటీకి చెందిన 17 మంది వీసీలు ఒకే వేదికపైకి వచ్చి వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సేవలను కొనియాడుతూ ఆయన్ని సత్కరించడం ఆయన నాలుగేళ్లు ఏయూకు అందించిన విశిష్ట సేవలకు గీటురాయిగా నిలిచింది.

ఏయూలోని చారిత్రక భవనాలు, పరిపాలనా భవనం, హాస్టల్స్, గ్రంధాలయం వంటివి పూర్తిస్థాయిలో ఆధునీకరించి నూతన శోభను అందించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమైంది. సుమారు రూ 400 కోట్లు విలువ చేసే ఏయూ భూములను పరిరక్షించడం ఆచార్య ప్రసాదరెడ్డికి విశ్వవిద్యాలయంపై ఉన్న మక్కువకు, ఆయని పనితీరుకు చక్కని ఉదాహరణగా నిలిచింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి జాతీయ స్థాయిలో ఏయూ తొలి పది స్థానాలలో నిలవాలని ఆకాంక్షించారు. ఏయూకు వచ్చిన సందర్భంలో ఇదే మార్గనిర్ధేశం చేశారు. దానిని సాకారం చేస్తూ జాతీయ స్థాయిలో నాక్ గుర్తింపుతో ఏ ప్లస్ ప్లస్ ర్యాంకు సాధించి వీసీగా తిరుగులేని రికార్డును ఆచార్య ప్రసాదరెడ్డి సొంతం చేసుకున్నారు.










# ఊపిరి పోసుకున్న..

# 'ఆంధ్రవిశ్వవిద్యాలయం'

విశ్వవిద్యాలయాలకు మూడేళ్లకోసారి వీసీలు మారడం సర్వసాధారణం. వర్సిటీల పరిపాలనాంశంలో అదొక భాగం. అయితే కొత్త వీసీల నియామకం జరిగిన ప్రతిసారి వారి ఆలోచనలకు, పనితీరుకు అనుగుణంగా ఆయా వర్సిటీల్లో ప్రాధాన్యాంశాలు మారుతూ వుంటాయి. దీంతో ఒక్కోసారి అప్పటి వరకు వర్సిటీ ప్రగతికి, విద్యార్థుల భవిష్యత్‌కు గీటురాయిగా నిలిచిన ప్రతిష్టాత్మక కార్యక్రమాలు సైతం మూలకు చేరుతుంటాయి. ఇలాంటి సందర్భాల్లో ఆయా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగితే బాగుండు.. అనే భావన ఆయా వర్సిటీల్లో వ్యక్తమవుతూ ఉంటుంది. ఆయా కార్యక్రమాలు కొనసాగుతాయో., లేదో.., అనే ఆందోళన కూడా కలుగుతుంది. గత నవంబర్‌లో వీసీగా ఆచార్య ప్రసాదరెడ్డికి కాలపరిమితి ముగిసిన సందర్భంలోను అచ్చం ఇలాంటి పరిస్థితితే ఆంధ్రవిశ్వవిద్యాలయంలో నెలకొంది. ఏయూ ప్రగతికి, విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేసేలా ఆయన ప్రతిష్టాత్మకంగా రూపొందించిన కార్యక్రమాలు కొనసాగుతాయో.. లేదో.. అనే ఆందోళన వర్సిటీ ప్రగతిని కాంక్షించే ప్రతి ఒక్కరిలోను వ్యక్తమైంది. అయితే ఆయా ఆందోళనలకు ముగింపు పలుకుతూ ఆ విజన్‌కు కొనసాగింపుగా ఆచార్య ప్రసాదరెడ్డినే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ఏయూ వీసీగా నియమించడంతో ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్యార్థి, ఉద్యోగ వర్గాలు ఊపిరిపోసుకున్నాయి.

**వీసీగా ప్రసాదరెడ్డి నియామకంతో చిగురించిన ఆశలు**

**సీఎం జగన్‌కు సర్వత్రా వర్సిటీ వర్గాల అభినందనలు**

**వర్సిటీ అభివృద్ధి ప్రాజెక్టుల కొనసాగింపుకు..**

**ఇక డోకాలేదంటున్న ఆచార్య, విద్యార్థి వర్గాలు**

**ఆచార్య ప్రసాదరెడ్డి సారథ్యంలో ఊపందుకోనున్న**

**ముఖ్యమంత్రి జగన్ ఉన్నత విద్యాభివృద్ధి విజన్**













## ఈ యాక్టివిటీస్‌కు డోకా లేదు..

**వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి..** గత నాలుగేళ్లలో ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధిపై చెరగని ముద్ర వేశారు. ఒక పక్క వర్సిటీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూనే విద్యార్థుల భవిష్యత్‌కు అవసరమైన కార్యచరణను ముందుకు తీసుకెళ్లారు. జాతీయ స్థాయిలోని ఉన్నత విద్యా సంస్థలకు దీటుగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ఖ్యాతిని రెపరెపలాడించేలా ప్రణాళికలు రచించారు. ఇందులో భాగంగానే జాతీయ స్థాయిలో నాక్‌లో ఉత్తమ ర్యాంకు సాధించి దేశం మొత్తం ఆంధ్రవిశ్వవిద్యాలయం వైపు చూసేలా చేశారు. ఈ నేపథ్యంలో ఆయన మరోసారి ఏయూ ఉపకులపతిగా కావడంతో వర్సిటీలో ఆయన ప్రారంభించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల అమలలో సగటు అభిమానికి ఉన్న ఆందోళన పటాపంచలైంది. విద్యార్థు ఉన్నత భవిష్యత్ దిశగా నడిపించేందుకు వర్సిటీలోని అన్ని కళాశాలల పరిధిలో ఏర్పాటు చేసిన ప్లేస్ మెంట్ సెల్స్ సేవలు నిర్విరామంగా కొనసాగేందుకు అవకాశం లభించింది. వర్సిటీలో ఉన్నత విద్యను పూర్తిచేసుకున్న ప్రతి విద్యార్థి ఉన్నత ఉద్యోగంతో క్యాంపస్ వీడి వెళ్లాలనే సంకల్పంతో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఈ ప్లేస్‌మెంట్ సెల్స్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ సెల్స్ ద్వారా ఏటా క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించడం, ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రుల చేతులమీదగా నియామక పత్రాలు అందజేయడం వంటి మహోన్నత కార్యక్రమానికి వీసీ శ్రీకారం చుట్టారు. దీంతో పాటు ఏయూ విద్యార్థులను పారిశ్రమలతో అనుసంధానం చేసే దిశగా 20 వరకు ఇండస్ట్రియల్ ఛైర్స్‌ను క్యాంపస్‌లో నెలకొల్పారు. ఆయా ఛైర్స్ ద్వారా విద్యార్థులు విద్యార్థులను ఆయా పరిశ్రమలకు పంపించి నైపుణ్యాన్ని పెంచే కార్యక్రమానికి తొలిసారి శ్రీకారం చుట్టారు. దీంతో పాటు విద్యార్థుల్లో ఆవిష్కరణలను ప్రోత్సహించే దిశగా ఏయూలో ఆ-హబ్‌ను ఏర్పాటు చేశారు. 200 వరకు స్టార్టప్ సంస్థలు విద్యార్థుల భాగస్వామ్యంతో ఆవిష్కరణలు చేసే దిశగా ప్రోత్సాహనికి శ్రీకారం చుట్టారు. దీంతో పాటు టీకాబ్స్-ఈ, ఇంకుబేషన్ సెంటర్‌ల ద్వారా ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పరిశోధనాత్మక ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారు. ఎలిమెంట్ ద్వారా పార్మశీలో పరిశోధనలకు ప్రణాళికలు సిద్దం చేశారు. దీంతో పాటు వర్సిటీ వ్యాప్తంగా ఆచార్యులను పరిశోధనల ద్వారా ప్రోత్సహించడంతో పాటు పలు పేటెంట్ల సాధన దిశగా సక్సస్ సాధించారు. ఒకే సారి 100 పేటెంట్లకు దరఖాస్తు చేయించి వర్సిటీ భవిష్యత్ విజన్‌ను ఇంటా, బయట చాటి చెప్పారు.

## ఏయూ తెలుగు విభాగంలో
# వేమన జయంతి వేడుకలు



**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు విభాగం ఆధ్వర్యంలో ప్రజాకవి వేమన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ముందుగా వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశానికి తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా విచ్చేసిన సమైక్యభారతి జాతీయ సమన్వయకర్త శ్రీ పి కన్నయ్య మాట్లాడుతూ వేమన పద్యాలు సరళ సుందరంగా ఉండి ప్రజల భావాలను వెల్లడి చేశాయన్నారు. వేమన పద్యాలు అలతి అలతి పదాలతో ఆటవెలదులతో నాట్యం చేశాయని సమాజం లో ఉన్న సామాజిక రుగ్మతలపై వేమన కవిత ఖడ్గంతో, అక్షరాయుధం తో చైతన్యం కల్గించారన్నారు. రాచరిక వ్యవస్థలో ఆనాటి మూఢ సమాజంపై సామాజిక తిరుగుబావుటా ఎగురవేసిన చైతన్యశీలి వేమన అని కొనియాడారు. మానవ జీవన విధానాన్ని వేమన పద్యాలు ప్రతి కోణంలో స్పృజించాయన్నారు. అందుకే వేమన ప్రజాకవి అయ్యాడన్నారు. అయన లోక సత్యాలను ఆవిష్కరించి ధర్మసూక్ష్మాన్నిబోధపర్చిన కర్తవ్య బోధకుడన్నారు. కాలానికంటే ముందే తనభావాలను వెల్లడించిన ఆధ్యాత్మిక చింతన యోగి అని తెలియజేసారు. ఆత్మీయ అతిథిగా విచ్చేసిన తెలుగు పూర్వ ఆచార్యులు ఆచార్య గజ్జా యోహాన్‌బాబు మాట్లాడుతూ వేమన పద్యాలు చూడటానికి, చదవటానికి చిన్నగా ఉన్నప్పటికీ అందులోని భావార్థం చాలా విస్తృతమైనదని సామాన్యార్థం కంటే అయన విశేషమైన అర్థానికి ప్రాధాన్యత ఇచ్చారన్నారు .అందుకే అయన పద్యాలు దేశ సరిహద్దులు దాటి విశ్వం వైపు ప్రయాణించి వివిధ భాషలోకి అనువాదమయ్యాయని అందుకే అయన విశ్వకవి అయ్యారన్నారు. ప్రధాన వక్తగా విచ్చేసిన ఆచార్య వెలమల సిమ్మన్న మాట్లాడుతూ జానపద సాహిత్యాన్ని ఆదరించినట్లు వేమన సాహిత్యాన్ని ఆనాటి నుండి నేటి ప్రజలవరకు ఆదరిస్తున్నారని అయన సర్వకాలాలలో సార్వజనికమైన అంశాలను అయన రచనల్లో చొప్పించటం చేత తెలుగు సాహిత్యం లో అజరామరంగా అయన పద్యాలు నిలిచాయని, అయన కవిత్వంలో మనిషిలో నిస్వార్థ చింతనను విడనాడాలనే దృక్పథంతో పాటు సమాజ ప్రతిబంధకమైన మూఢ విశ్వాసాలపై నిరసన భావం , విగ్రహారాధన ,కుటుంబ వ్యవస్థలోని స్వార్థచింతన ను రూపుమాపాలనే దృకోణం కన్పిస్తుందన్నారు. వేమన సాహిత్యం పై విశేష పరిశోధనతో పాటు ఇతర భాష కవులతో వేమన సాహిత్యాన్ని తులనాత్మకత జరిగిన విధానాన్ని గూర్చి వివరించారు .

ఈ కార్యక్రమంలో ఆచార్య బూసి వెంకటస్వామి, ఆచార్య సీతారత్నం, డాక్టర్ అన్నంశెట్టి ఈశ్వరమ్మ, కట్టెపోగు రత్న శేఖర్ ,డాక్టర్ పెండ్యాల లావణ్య ,డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఎల్ గిరీష్ కుమార్ ,ఇళ్ల మురళీధర్ ,బి అఖిల ,చింతా ప్రభాకర్ ,బొద్దు శ్రీరామమూర్తి, పరిశోధక విద్యార్థులు మరియు స్నాతకోత్తర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి ప్రదాత
# స్వామి వివేకానంద

**ఏయూ న్యూస్, జనవరి:** భారతీయ యువతకు స్ఫూర్తి ప్రదాతగా స్వామి వివేకానంద నిలుస్తారని ఏయూ రెక్టార్ వీసీ ఆచార్య కె.సమత అన్నారు. వివేకానంద జయంతి, యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏయూ ఈసి హాల్‌లో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమత మాట్లాడుతూ సనాతన ధర్మానికి రాయభారిగా, మహెూన్నత వాగ్ధాటితో భారతదేశ సంస్కృతి వారసత్వాన్ని ప్రపంచానికి వివేకానందుడు పరిచయం చేసారన్నారు. భారతీయ యువతకు దిశానిర్ధేశం చేసిన స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శనీయమన్నారు. భారతీయుల్లో జాతీయవాద స్ఫూర్తిని నింపడంలో, యువతకు మార్గనిర్ధేశం చేయడంలో ఆయన ప్రసంగాలు ఎంతో ప్రభావవంతంగా నిలచాయన్నారు. సోదర భావనతో ఇతరుల పట్ల దయ, ప్రేమ కలిగి ఉండాలనే ఆయని సందేశం నేటికీ ఆచరణీయమన్నారు. వివేకానందుని బోధనలు మానవాళికి మార్గదర్శనం చేస్తూనే ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఉర్దూ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య రహమాన్, ఏయూ ఓఎన్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్,ఏపి ఉన్నత విద్యమండలి సెక్రటరీ ఆహ్మద్ నజీర్, ఏయూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ సమైక్యత శిబిరానికి
# ఏయూ విద్యార్థులు




**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం వలంటీర్లు జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికయ్యారు. వీరిని ఏయూ రెక్టార్ వీసీ ఆచార్య కె.సమత తన కార్యాలయంలో అభినందించారు. ఇటువంటి కార్యక్రమాలలో భాగం కావడం వలన విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడతాయన్నారు. సమూహంగా పనిచేయడం, కార్యసాధక నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. ఇటువంటి శిబిరాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు తమ నైపుణ్యాలను, సామర్థ్యాలను మెరుగుపరచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏయూ జాతీయ సేవా పథకం సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, జిల్లా ప్రోగ్రాం అధికారిణి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, ప్రోగ్రాం అధికారిణి అనసూయ తదితరులు పాల్గొన్నారు. ఏయూ పరిధిలోని జివీపీ కళాశాల విద్యార్థిని జి.కావ్య దేవి, డాక్టర్ వి.ఎస్ కృష్ణా కళాశాల విద్యార్థిని ఏ.చూడామణి, ఏయూ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి వి.రామరాజు, టిఎస్ఆర్-టిబికె డిగ్రీ కళాశాల విద్యార్థి వై.విశ్వమోహన్‌లు హైదరాబద్‌లో ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరిగే జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికయ్యారు.

## ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఏయూలో నిర్వహించారు. ఇంచార్జి వీసీ ఆచార్య కె.సమత తన కార్యాలయంలో డైరీ, క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి చందోలు వెంకటేశ్వర్లు, విజిలెన్స్.మానిటరింగ్ కమిటీ సభ్యులు బోనెల యేసుబాబు, కటికల కల్పన, ఏయూ ఆచార్యులు ఎన్.ఏ.డి పాల్, ఆచార్య టి.సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఉపకులపతులుగా మరో ఇద్దరు ఆచార్యులు





**ఏయూ న్యూస్, జనవరి:** మరో ఇద్దరు ఏయూ ఆచార్యులు వీసీలుగా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ జారీ చేసింది. ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ఆచార్య జి.వి.ఆర్. శ్రీనివాసరావు అనంతపురం జె.ఎన్.టి.యు., ఏయూ ఫిలాసఫీ విభాగ పూర్వ ఆచార్యురాలు రజనీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం) వీసీలుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆచార్య శ్రీనివాసరావు గుంటూరు జిల్లా పొన్నూరులో జన్మించారు. ఏయూలో 1987లో ఎంటెక్ పూర్తిచేసిన అనంతరం గుంటూరు ఆర్.వి.ఆర్. అండ్ జె.సి.ఒ.పి ఇంజినీరింగ్ కళాశాలలో 1987-1989 కాలంలో లెక్చరర్‌గా, 1989-94 మధ్యకాలంలో ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో లెక్చరర్గా సేవలు అందించారు. అనంతరం 1994-2004 మధ్య ఏయూలో అసోసియేట్ ప్రొఫెసర్గా, 2004 నుంచి 2020వరకు ప్రొఫెసర్గా పనిచేశారు. 2020 నుంచి 2023 వరకు నూజివీడు ఐఐఐటీ డైరెక్టర్‌గా డిప్యుటేషన్‌పై వెళ్లారు. గత నవంబరులో ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో మళ్ళీ విధుల్లో చేరారు. ఏయూ ఫిలాసఫీ విభాగ పూర్వ ఆచార్యురాలు కె.ఆర్.రజిని శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా నియమితులయ్యారు. ఈమె ఏయూ పూర్వ విద్యార్థిని, 1982లో ప్రథమ శ్రేణిలో ఎంఏ పట్టా అందుకున్నారు. బోధనలో 28 ఏళ్లకు పైగా అనుభవంతో ఏయూకు విశిష్ట సేవలు అందించారు. 1994 నుంచి 2000 వరకు ఏయూలో సహాయ ఆచార్యులుగా సేవలు అందించారు. 2000 నుంచి 2008 వరకు అసోసియేట్ ప్రొఫెసర్‌గాను 2008 నుంచి 2019వరకు ఆచార్యులుగా పనిచేశారు. తన సర్వీసులో పలు వార్డులు అందుకోవడంతో పాటు పలు కీలక పదవులను అధిరోహించి ఏయూకు విలువైన సేవలు అందించారు. ఈ నేపధ్యంలో ఈ ఇద్దరు ఆచార్యులకు వర్సిటీ వర్గాలు పెద్ద ఎత్తున అభినందనలు తెలిపాయి. ఆచార్య ప్రసాదరెడ్డిని ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీగా రెండవసారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం వర్సిటీకి చెందిన మరో ఇద్దరు ఆచార్యులకు వీసీలుగా అవకాశం కల్పించడం పట్ల వర్సిటీ వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

## వీసీని అభినందించిన ఎంప్లాయిస్ యూనియన్

**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్ర విశ్వవిద్యాలయం వీసీగా ఆచార్య ప్రసాదరెడ్డి 2వ సారి నియమితులు కావడం పట్ల ఏయూ ఎంప్లాయిస్ యూనియర్ అభినందనలు వ్యక్తం చేసింది. ఈ మేరకు యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ గుంటిబోయిన రవికుమార్ ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు వీసీ ఆచార్య ప్రసాదరెడ్డిని ఆయని కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ సమర్థవంతమైన వీసీగా ఆచార్య ప్రసాదరెడ్డి గత నాలుగేళ్లలో పేరుతెచ్చుకున్నారన్నారు. ఏయూను గర్వించదగిన విధంగా అభివృద్ధి చేయడంతో పాటు జాతీయ స్థాయిలో ఖ్యాతి పెంచారన్నారు. ఆయని సారధ్యంలో పనిచేయడానికి ఉద్యోగలు సిద్ధంగా ఉన్నారన్నారు.



# మా మాట

## 2వ సారి వీసీగా నియామకం..
## గత 4ఏళ్ల వర్సిటీ అభివృద్ధి...
## వర్సిటీపై ఎల్లో మీడియా దుష్ప్రచారం..
## వీసీ, రిజిస్ట్రార్ల విజనరీ కాంబినేషన్‌పై..




### ఓర్వలేకే ఎల్లోమీడియా దుష్ప్రచారం

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరుగుతున్న విప్లవాత్మక అభివృద్ధిని చూసి ఓర్వలేకే ఎల్లో మీడియా వర్సిటీపైనా, ఆచార్య ప్రసాదరెడి గారి పైనా దుష్ప్రచారం చేస్తోంది. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏయూ అభివృద్ధిని కనీసం పట్టించుకోలేదు. ఏయూ ఆస్తులు వినియోగించుకొని మీటింగులు పెట్టుకున్న పరిస్థితి. అయినప్పటికీ ఎల్లో మీడియా ఏనాడు నోరుట మెదిపిన దాఖలాలు లేవు. కానీ ప్రసుత్తం ఏయూకు పెద్ద ఎత్తున మంచి జరుగుతుంటే వారు ఓర్వలేకున్నారు. వీసీ ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్‌ల సారధ్యంలో ఏయూ మరింత అభివృద్ధి సాధించనుంది.



**- కేకే రాజు, చైర్మన్, ఎన్ఆర్ఈడీసీఏపీ**

### గాంధీని కూడా విమర్శించిన సహజం

వీసీగా ప్రసాదరెడ్డి మరోసారి నియామకం కావడం అభినందనీయం. ఇలాంటి టైం లో ఆయన సేవలు ఏయూ కి అవసరం. గత నాలుగేళ్ళ అభివృద్ధికి గుర్తింపుగా ఆయనకు మరోసారి ప్రభుత్వం విసిగా అవకాశం కల్పించింది. అభివృద్ధి లేదని కొన్ని పత్రికలు వర్సిటీపై చేస్తున్నది అర్ధంలేని ఆరోపణ. మహాత్మా గాంధీనీ కూడా విమర్శించిన దేశం మనది. వర్సిటీ పై జరుగుతున్న దుష్ప్రచారం కూడా ఈ కావకే చెందుతుంది. వీసీ ప్రసాదరేడ్డి, రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్ కాంబినేషన్లో వర్సిటీ రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధిస్తుంది. **- ఆచార్య జాలాది రవి, విభాగాధిపతి, కామర్స్ అండ్ మేనేజ్మెంట్ డిపార్ట్మెంట్**



### రాజకీయ లబ్ధికే దుష్ప్రచారం

ఆంధ్రవిశ్వవిద్యాలయం గత కొన్నేళ్లు విప్లవాత్మక అభివృద్ధిని సాధించింది. గతంలో ఈ విశ్వవిద్యాలయాన్ని కొందరు వ్యక్తులు దెయ్యాల కొంపగా పేర్కొన్న సందర్భాలు ఉన్నాయి. అలాంటి వారు యూనివర్సిటీ అభివృద్ధి చెందకోడదని చాలా దుష్ప్రచారం చేస్తున్నారు. కొన్ని రాజకీయ పార్టీలు సైతం ఇందులో భాగంగా ఉన్నాయి. ఎల్లో మీడీయా ద్వారా జరుగుతున్న దుష్ప్రచారం అంతా కేవలం రాజకీయ లబ్ధికే. ఇలాంటి అంశాలకు పెద్దగా ప్రాధాన్యమివ్వాల్సిన అవసరం లేదు. రానున్న రోజుల్లో వీసీ, రిజిస్ట్రార్‌ల స్ఫూర్తితో ఏయూ వరల్డ్ క్లాస్ ప్రగతి సాధిస్తుంది.



**- సేనాపతి అప్పారావు, జీవీఎంసీ కౌన్సిల్ సభ్యుడు**

### సీఎం జగన్ సార్‌కు కృతజ్ఞతలు

ఆంధ్రవిశ్వవిద్యాలయం చరిత్రలో ఆచార్య ప్రసాదరెడ్డి ఒక విజనరీ వైస్ ఛాన్సలర్‌గా స్థానం సాధించారు. ఆయన్ని మరోసారి ఏయూ వీసీగా నియమించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిగారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. చాలా ఎళ్లుగా వీసీ ప్రసాదరెడ్డి గారితో నాకు మంచి అనుబంధం ఉంది. రిజిస్ట్రార్‌గా, రెక్టార్‌గా ఆయనతో కలిసి పని చేయడం జరిగింది. ఆయని పని తనం మెచ్చే సీఎం మరోసారి వీసీగా ఆయన్ని నియమించారు. ఆయన వీసీగా ఫిజికల్ ఎడ్యుకేషన్‌కు అత్యంత ప్రాధాన్యమిచ్చారు. వీసీ, రిజిస్ట్రార్‌ల కాంబినేషన్‌లో ఏయూ మరింత ప్రగతి సాధించనుంది.



**- ఆచార్య ఎన్.విజయమోహన్**
**- డీన్ స్టూడెంట్స్ అఫైర్స్, ఏయూ**

### రాళ్లు విసిరేవాళ్లు ఎప్పుడూ ఉంటారు

అభివృద్ధే లక్ష్యంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఏయూకు సేవలు అందిస్తున్నారు. అయితే అభివృద్ధి జరుగుతున్న క్రమంలో కొంతమంది ఓర్వలేక రాళ్లు విసురుతూ ఉంటారు. వందలో ఒకరో ఇద్దరో ఇలాంటి వాళ్లు ఉంటారు. అది పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు దీటుగా ఏయూని ప్రసాదరెడ్డి సార్ అభివృద్ధి చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో ఏయూకు మరోసారి వీసీగా ఆయన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియమించడం ఆనందదాయకం. ఎంప్లాయిస్ యూనియన్ తరపున సీఎంకు కృతజ్ఞతలు.



**డాక్టర్.రవికుమార్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు**

### ఆ వార్తలు వాస్తవ విరుద్ధం

ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రైట్ టైమ్‌లో రైట్ పర్స్‌ను రాష్ట్రప్రభుత్వం వీసీగా నియమించింది. దీంతో నాలుగేళ్లలోనే వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఏయూను ట్రాన్స్‌ఫర్మేషన్‌లోకి తీసుకొచ్చారు. ఈ సమయంలో 2వ సారి ఆయన్ని వీసీగా నియమించడం చాలా అభినందనీయం. వీసీ గారి నియామకంతో ఏయూలో పండగ వాతావరణం నెలకొంది. ఆయని నాయకత్వంలో ఆంధ్రవిశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు సైతం ప్లేస్‌మెంట్స్ సాధించడం నిజంగా అద్భుతం. ఏయూపై ఎల్లోమీడియా రాస్తున్న వార్తలు వాస్తవ విరుద్ధం.



**- ఆచార్య వీర్రాజు, విభాగాధిపతి, ఏయూ పొలిటికల్ సైన్స్**

### వరల్డ్‌క్లాస్ అభివృద్ధికి నాంది

ఏయూలో గత నాలుగేళ్లలో అద్భుతమైన అభివృద్ధి జరిగింది. నాక్‌లో ఏ ప్లస్ ప్లస్ గ్రేడు సాధించామంటే అది కేవలం ఆచార్య ప్రసాదరెడ్డిగారి విజనరీ ప్రణాళికే. ఆయన నాయకత్వంలో ఏయూ మరింత ప్రగతి సాధిస్తుంది. ఆయన్ని మరోసారి వీసీగా నియమించడం పట్ల సీఎం జగన్‌మోహన్‌రెడ్డిగారికి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తున్నాను.
వర్సిటీపై కొన్ని పత్రికలు చేస్తున్నది అబద్ధపు ప్రచారమే. వీసీతో పాటు రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ నాయకత్వంలో ఏయూ వరల్డ్‌క్లాస్ అభివృద్ధిని సాధిస్తుంది.



**- ఆచార్య ఏ.పల్లవి, విభాగాధిపతి, డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్**

### ఆ ఖ్యాతి వీసీ ప్రసాదరెడ్డిదే

గత 40 ఏళ్లుగా ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని నేను చూస్తున్నాను. ఏయూకి 2వ సారి వీసీగా సేవలు అందించిన ఘనత కేవలం ఇద్దరు వీసీలకు మాత్రమే దక్కింది. అందులో ఒకరు ఆచార్య గోపాలకృష్ణారెడ్డి కాగా రెండవది ఆచార్య ప్రసాదరెడ్డే. వర్సిటీ చరిత్రలో ఈ రికార్డు ఎప్పటికీ నిలిచే ఉంటుంది. 2వ సారి ఆయన వీసీగా నియమితులు కావడంలో గతంలో చేసిన ప్రగతే తలమానికంగా నిలిచింది. ఈ కారణంగానే ఆయనకు రెండవసారి సీఎం జగన్ అవకాశం కల్పించారు. ఆచార్య ప్రసాదరెడ్డి గారి నాయకత్వంలో ఏయూ వందేళ్ల పండగా సక్సస్‌ఫుల్‌గా జరుగనుంది.



**- ఆచార్య డీవీఆర్ మూర్తి, డీన్, ఏయూ పీజీ ఎగ్జామినేషన్స్**

**2వ సారి వీసీగా నియామకం..**
**గత 4 ఏళ్ల వర్సిటీ అభివృద్ధి...**
**వర్సిటీపై ఎల్లో మీడియా దుష్ప్రచారం..**
**వీసీ, రిజిస్ట్రార్ల విజనరీ కాంబినేషన్‌పై..**

# మా మాట




## డైనమిక్ వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి రెండవసారి బాద్యతలు చేపట్టడం వలన వర్శిటి మరింత అభివృద్ధి సాదిస్తుంది. ఐఎఎస్ఇ లో నూటికి నూరు శాతం విద్యార్ధులకు ఉపాధి అవకాశాలు కల్పించారు. వీసీగా నాలుగేళ్లు చేసిన ఆచార్య ప్రసాదరెడ్డి క్యాంపస్‌ను అద్భుతమైన అభివృద్ధి చేసి మంచి పేరు తెచ్చుకున్నారు. అందుకే ప్రభుత్వం ఆచార్య ప్రసాదరెడ్డిని గుర్తించి మరలా వీసీగా నియమించారు.

**ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ, ఐఎఎస్ఇ ఏయూ**

## మరో 50 ఏళ్ల వరకు వర్సిటి భవనాలుకు డోకా లేదు



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో వివిధ కళాశాలల్లో ఉన్న భవనాలు రిన్నోవేషన్ చేయడం వలన నూతన శోభ చేకూరింది. మరో యాబై ఏండ్ల వరకు ఈ భవనాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయి. గ్రీన్ క్యాంపస్‌గా తీర్చి దిద్దారు. మంచి రహాదారులు నిర్మాణాలు చేసి విద్యార్థులకు ప్రశాంత వంతమైన వాతావరణాన్ని అందించిన ఘనత ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి గారికే దక్కుతుంది.

**ప్రిన్సిపాల్ ఆచార్య వి. విజయలక్ష్మి,**
**డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ లా ఏయూ**

## ప్రసాదరెడ్డి సేవ వెలకట్టలేనిది

ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీగా గత నాలుగేళ్లుగా ఆచార్య ప్రసాదరెడ్డి ఏయూ అందించిన సేవలు వెలకట్టలేనివి. గతంలో ఏయూ వీసీ ఇంతగా వర్సిటీకి సేవలుమ అందించిన దాఖలాలు లేవు. దీంతో ఏయూలో విప్లవాత్మక మార్పు వచ్చింది. 2వ సారి వీసీగా ఆయన్ని రాష్ట్ర ప్రభుత్వం వీసీగా నియమించడం అభినందనీయం. రానున్న రోజుల్లో వర్సిటీ మరింత ప్రగతి సాధించడానికి ఇది దోహదం చేస్తుంది. త్వరలో ఏయూ వందేళ్ల పండగ చేసుకోబోతుంది. ఈ నేపథ్యంలో వర్సిటీకి సమర్ధవంతమైన నాయకత్వం అవసరం. వీసీ సీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్ల సమర్దవంతమైన నాయకత్వంలో వందేళ్ల పండగా అట్టహాసంగా జరుగుతుందని భావిస్తున్నారు. దీంతో వర్సిటీకి వరల్డ్ క్లాస్ గుర్తింపు వస్తుంది.



**- ఆచార్య సుబ్రహ్మణ్యం,**
**ఏయూ పూర్వ ఆచార్యులు**

## ఎంతో సమర్ధతకల వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా రెండవసారి నియమితులయిన ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి సమర్ధతకల వైస్ ఛాన్సలర్, రాష్ట్ర ప్రభుత్వం వీసీ గా ప్రసాదరెడ్డిని నియమించడం పట్ల అభినందనలు తెలియజేస్తున్నాను. గత నాలుగేళ్లలో వర్శిటి ఎంతో అభివృద్ధి సాదించింది. విద్యార్థులకు కావలసిన మౌళిక సదుపాయాలు కల్పించారు. కోట్లాది విలువ చేసే వర్సిటి భూములు వర్సిటికి అందించి అభివృద్ధి చేసారు.

**ప్రిన్సిపాల్, ఆచార్య ఎ. నర్శింహారావు , కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ ఏయూ**

## అభివృద్ధి చేసి చూపించిన వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అభివృద్ధి చేసి చూపించిన వీసీ ఎవరు అంటే ఆచార్య ప్రసాదరెడ్డి ని చెప్పవచ్చు. విద్యార్థులకు ఎం కావాలో గుర్తించి వాటిని అమలు చేసిన ఘనత ఆచార్య ప్రసాదరెడ్డి కే దక్కుతుంది. నాక్ గ్రేడింగ్ తోపాటు వర్సిటి ని మంచి రాంకింగ్ వచ్చే విధంగా కృషి చేసారు. ఇలాంటి డైనమిక్ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆంధ్రవిశ్వవిద్యాలయనానికి అవసరం.

**ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.కె. భట్టి,**
**కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్, ఏయూ**

## నాక్ ఎప్లస్ ప్లస్ చైర్స్ ప్రొఫెసర్స్ వీసీ సాదించారు



రెండవసారి వీసీగా ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నియమితులవ్వడం సంతోషంగా ఉంది. నాక్ ఎ ప్లస్ ప్లస్ ర్యాంకు సాదించి దేశ వ్యాప్తంగా యూనివర్శిటిలో ప్రముఖ స్థానం సాదించడానికి ఆయన కారణం, ఎంతో కష్టపడి పనిచేసి వర్సిటి అభివృద్ధి చేసారు. చాలా పనులు మిగిలి ఉన్నాయి. వర్శిటికి చైర్ ప్రొఫెసర్స్ అందించిన ఘనత ఆయనదే ఈ సారి వీసీ గా నియమితులవ్వడం వలన వర్శిటి మరింత అభివృద్ధి సాదిస్తుంది.

**ప్రిన్సిపాల్ ఆచార్య కె. శ్రీనివాసరావు,**
**కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి ఏయూ**

## వీసీ ప్రసాదరెడ్డి అంటేనే క్రమశిక్షణ ప్రతిభావంతుడు



ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నియమితులవ్వడం చాలా సంతోషం, గత నాలుగు సంవత్సరాలు వీసీగా ఉన్న సమయంలో వర్సిటిలో క్రమశిక్షణ కల్గినవిద్య ను విద్యార్థులకు అందించారు. అలాగే కోర్సు పూర్తిఅయిన వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించి విద్యార్థులకు సహాకారం చేసారు. క్యాంపస లో నాలుసంవత్సరాలు నుంచి క్యాంపస్ ఎంతో ప్రసాంతగా ఉంది. అలాగే నాడు నేడు ప్రభుత్వ ప్రాజెక్టుల ద్వారా హాస్సల్ రిన్నోవేషన్ చేసి విద్యార్థుళకు సౌకర్యాలు కల్పించారు.

**ప్రిన్సిపాల్ ఆచార్య వై. రాజేంద్రప్రసాద్, కాలేజ్ ఆఫ్ ఫార్మా ఏయూ**

## నూటికి 90 శాతం విద్యార్థులకు ఉద్యోగాలు కల్పించారు



ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి నూటికి 90 శాతం ఉద్యోగాలు విద్యార్థులకు కల్పించారు. ముఖ్యంగా వైస్ ఛాన్సలర్‌గా ఆచార్య ప్రసాదరెడ్డి గారికి రెండవ సారి ప్రభుత్వం నియమించడం చాలా సంతోషంగా ఉంది. ఇంజనీరింగ్ విద్యార్థులు, పరిశోధకులు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. నాక్ ఎ ప్లస్, ప్లస్ 3.74 పాయింట్లు రావడాని ఎంతో కష్టపడి పనిచేసారు. మంచి ర్యాంకు రప్పించిన ఘనత ఆయనకే దక్కుతుంది.

**ప్రిన్సిపాల్ ఆచార్య జి. శశిభూషణరావు, కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఏయూ**

# ఆచార్య ప్రసాదరెడ్డి
# ఏయూకు మోడ్రన్ ఆర్కిటెక్ట్



## నాక్ ర్యాంక్‌తో జాతీయ స్థాయి ఖ్యాతి

ఎంతో మంది మహోన్నత వ్యక్తులు ఏయూకు సేవలు అందించారు. ఇంతటి ప్రాధాన్యమున్న ఏయూకు వీసీగా సేవలందించిన ఆచార్య ప్రసాదరెడ్డి కొన్నేళ్లలోనే అద్భుమైన ప్రగతిని సాధించారు. ఏయూలో పెద్ద ఎత్తున ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధితో పాటు విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేశారు. ఈ వర్సిటీ పూర్వ ఆచార్యుడిగా గర్విస్తున్నాను. నాక్‌లో జాతీయ స్థాయిలో 2వ స్థానంతో కూడిన ఏ ప్లస్, ప్లస్ ర్యాంకు సాధించడం అభినందనీయం. స్టార్టప్‌లో విద్యార్థులకు మంచి ప్రోత్సాహం అందించారు.



**- ఆచార్య జీఎస్ఎన్ రాజు,**
**కులపతి, సెంచూరియన్ యూనివర్సిటీ**

## తప్పుడు రాతలు మానాలి

రాష్ట్రం ప్రభుత్వం ఆచార్య ప్రసాదరెడ్డిగారిని మరోసారి వీసీగా నియమించడం చాలా మంచి నిర్ణయం. ఏయూ మా వార్డును అనుకొని ఉంటుంది. గతంలో అనేక అసాంఘిక కార్యకలాపాలకు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వేదికగా ఉండేది. అలాంటి మైదానాన్ని ఉన్నతంగా తీర్చిదిద్ది విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చారు. దీంతో పాటు గత నాలుగేళ్లలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కొన్ని పత్రికల్లో వర్సిటీ అభివృద్ధికి వ్యతిరేకంగా రాస్తున్న వార్తలు సరికాదు. ఏయూ అభివృద్ధిని ఓర్వలేక ఎల్లో మీడియా దుష్ప్రచారం చేస్తోంది.



**- పీతల గోవింద్, ఏపీ పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ డైరెక్టర్**

## ఆక్రమణలకు ముగింపు పలికారు

ఆచార్య ప్రసాదరెడ్డి సార్ మరోసారి ఏయూ వీసీగా నియమితులు కావడం ఆనందదాయకం. ఇందుకు ముఖ్యమంత్రికి అభినందనలు. ఆయన సారధ్యంలో ఇప్పటికే ఏయూ పెద్ద ఎత్తున అభివృద్ధిని సాధించింది. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్లేస్‌మెంట్స్ ఏయూ విద్యార్థులు సాధించారు. నాక్‌లో ఉత్తమ ర్యాంకు ఏయూ సాధించింది. గతంలో ఏయూ స్థలాలు పెద్ద ఎత్తున అక్రమణలకు గురయ్యాయేవి. వాటికి ప్రసాదరెడ్డి ముగింపు పలికారు. అద్భుతమైన విజనరీతో ఆయన వర్సిటీ అభివృద్ధికి ఆహోర్నిషలు శ్రమిస్తున్నారు.



**- ద్రోణంరాజు శ్రీవత్సవ, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు**

## వర్సిటీపై విమర్శలకు తావులేదు

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో విప్లవాత్మక అభివృద్ధి జరుగుతుంది. గత నాలుగేళ్లుగా ఏయూ సాధించిన ప్రగతే ఇందుకు నిదర్శనం. ఈ ప్రగతి విషయంలో ఏయూ విద్యార్థి, ఉద్యోగ, ఆచార్య వర్గాలు చాలా ఆనందంగా ఉన్నాయి. ఈ సందర్భంలో వర్సిటీలో వ్యతిరేతకత, విమర్శ లకు తావులేదు. కొన్ని పత్రికల్లో వస్తున్న వార్తల్లో వాస్తవం లేదు. ప్రసాదరెడ్డి విజనరీ వీసీ. ఆయ ని నాయకత్వంలో ఏయూ సెంట్రల్ లైబ్రరీ సాంకేతికతను అందిపుచ్చు కుంది. జాతీయ స్థాయిలో 2వ బెస్ట్ లైబ్రరీగా నిలిచింది. వీసీ, రిజిస్ట్రార్‌ల కాంబినేషన్ లో ఏయూ వరల్డ్‌క్లాస్ ఖ్యాతి సాధిస్తుంది.



**- ఆచార్య వెంకటేశ్వర్లు, ఏయూ చీఫ్ లైబ్రేరియన్**

## అన్నింటా సర్వముఖాభివృద్ధి

గత నాలుగుగేళ్లలో ఆంధ్ర విశ్వవిద్యాలయం చారిత్రాత్మక అభివృద్ధి సాధించింది. అవకాశాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్, టెక్నాలజీ, విద్యార్థుల ప్రోత్సాహం ఇలా అన్నింటా వీసీ ప్రసాదరెడ్డి యూనివర్సిటీనీ అభివృద్ధి చేశారు. నాక్ లో ఉత్తమ ర్యాంకు సాధించడం సామాన్య విషయం కాదు. ఆచార్య ప్రసాద్ రెడ్డి మరొకసారి విసిగా నియామకం కావడంతో రానున్న రోజుల్లో ఈ అభివృద్ధి మరింత కొనసాగనుంది. వీసీ ప్రసాద్ రెడ్డి, రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్ కాంబినేషన్లు వర్సిటీ మరింత ప్రగతి సాధించనుంది.



**- ఆచార్య బీలా సత్యనారాయణ, ఏయూ పూర్వ ఉపకులపతి**

## ప్రసాదరెడ్డి ఓ అడ్వాన్సడ్ విజనరీ

ఆచార్య ప్రసాదరెడ్డిది చాలా అడ్వాన్సడ్ విజనరీ. ఇన్నోవేషన్‌ను ఆవిష్కరించేలా నిత్యం ఆయని ఆలోచనా సరళి ఉంటుంది. ఇది విద్యార్థుల విభష్యత్‌కు, వర్సిటీ అభివృద్ధికి పెద్ద ఎత్తున దోహదం చేస్తుంది. ఆయన నిత్యం యాంగ్ ఆలోచనలతో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారు. ఇలాంటి వ్యక్తిని 2వ సారి వీసీగా నియమించడం చాలా అభినందనీయం. ఇందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు. రానున్న రోజుల్లో ఆంధ్రవిశ్వ విద్యాలయం అంతర్జాతీయంగా మరింత అభివృద్ధి సాధిస్తుందన డంలో సందేహం లేదు.



**- సుబ్రహ్మణ్య శర్మ, పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా**

## మోడ్రన్ ఆర్కిటెక్ట్‌గా నిలిచారు

ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధి విషయంలో ఆచార్య ప్రసాదరెడ్డి మోడ్రన్ ఆర్కిటెక్ట్‌గా నిలిచారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయానికి కొత్త ఓరవడిని తీసుకొచ్చారు. మారుతున్న టెక్నాలజీ, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా క్యాంపస్‌లో నాలుగేళ్ల వ్యవధిలోనే విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. స్టార్టప్, ఇన్నోవేషన్‌ను దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. ఉన్నత ఉద్యోగాలు సాధన విషయంలో పెద్ద ఎత్తున ప్రోత్సాహం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఏయూకు పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా తరపున సాయం అందించేదుకు సిద్ధంగా ఉన్నాం.



**- నరసింహం, పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా**

## ఎప్పటికీ గుర్తుంచుకునే వీసీ

ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఎందరో వీసీలు వస్తుంటారు. అయితే చాలా తక్కువ మంది వీసీలు మాత్రమే అన్ని వర్గాల మన్ననలు అందుకుంటారు. అలాంటి అరుదైన వీసీలలో ఆచార్య ప్రసాదరెడ్డి ఒకరు. ఆయన మరోసారి ఏయూకు వీసీగా నియమితులు కావ డం అభినందనీయం. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌ల సారధ్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించనుంది. విద్యార్థుల క్రమ శిక్షణతో పాటు బంగారు భవిష్యత్‌కు వారు బాటలు వేస్తారు. వారి మార్కు అభివృద్ధిపై మాకు పూర్తినమ్మకం ఉంది.



**- పేడాడ రమణకుమారి, ఈసీ మెంబర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం.**

## ప్రసాదరెడ్డి నియామకంపై

# విద్యార్థుల ఆనందోత్సాహం

**థ్యాంక్యూ సీఎం సార్.. వీ లవ్ వీసీ సార్.. అంటూ విద్యార్థులు కేరింతలు**

**వర్సిటీ క్యాంపస్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో ఉత్సాహంగా సెలబ్రేషన్స్**

**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం వీసీగా ఆచార్య ప్రసాదరెడ్డి నియమితులు కావడం పట్ల ఏయూలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఇటీవల ఆయన వీసీగా బాధ్యతలు తీసుకోవడంతో వర్సిటీలో పండగ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఏయూ విద్యార్థులు సైతం పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఏయూలోని 7 క్యాంపస్ కళాశాలల విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక ఆంఫి థియేటర్‌లో విద్యార్థుల కోలాహలం మధ్య ప్రత్యేక వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి పాల్గొని విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేశారు. గత నాలుగేళ్లుగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఏయూకు అందించిన సేవలను, వీసీగా వారిని ప్రోత్సహించిన విధానాన్ని పలువురు విద్యార్థులు ఈ సందర్భంగా వెల్లడించారు. 2వ సారి ఆయనే వీసీగా రావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. థ్యాంక్యూ సీఎం సార్.. వీ లవ్ వీసీ సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో హోరెత్తించారు.






## వీసీ సార్ లీడర్ షిప్ అద్భుతం

వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సార్ లీడర్ షిప్‌లో చదువుకోవడం ఆనందంగా ఉంది. గత కొన్నేళ్లలో వీసీగా ఆయన వర్సిటీలో అనేక మార్పులు తెచ్చారు. స్టార్టప్, ఇన్నోవేషన్ కల్చర్, ఉన్నత ఉద్యోగ అవకాశాల కోసం అన్ని కళాశాలల పరిధిలో ప్లేస్‌మెంట్ సెల్స్ ఏర్పాటు చేశారు. వర్సిటీలో పెద్ద ఎత్తున విద్యార్థులకు సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చారు. ఆయని లీడర్‌షిప్‌లో ఏయూ జాతీయ స్థాయిలో తొమ్మిదవ ర్యాంకును ఏయూ సాధించింది. నాక్ ర్యాంకింగ్‌లో దేశంలో టాప్–2లో నిలిచింది.



**- మల్లికా,**
**ఏయూ ఫార్మశీ కళాశాల**

## రెండోసారి వీసీ కావడం ఆనందం

వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సార్ ఏయూ వీసీగా రెండవ సారి నియమితులు కావడం ఆనందంగా ఉంది. కమిట్‌మెంట్, ఉన్నతమైన లీడర్‌షిప్‌కు ఆయన నిదర్శనం. వర్సిటీ అభివృద్ధిలో విప్లవాత్మక మార్పులకు ఆయన శ్రీకారం చుట్టారు. వసతిగృహాల్లో విద్యార్థినులకు అత్యంత పట్టిష్టమైన భద్రత కల్పించారు. క్లాస్‌రూమ్స్, ల్యాబ్స్, కర్కులమ్ డిజైన్ ఇలా అన్నింటా విద్యార్థుల అవకాశాలే లక్ష్యంగా పనిచేస్తున్నారు. ఆయని సారథ్యంలో వందశాతం ప్లేస్‌మెంట్స్ సాధిస్తాం.



**- మసీహ, ఏయూ ఉమెన్స్ ఇంజినీరింగ్**

## థ్యాంక్యూ సీఎం సార్

వీసీగా ఆచార్య ప్రసాదరెడ్డిసార్‌ను 2వ సారి వీసీగా నియమించడం ఆనందంగా ఉంది. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. థ్యాంక్యూ సీఎం సార్. గత నాలుగేళ్లలో వర్సిటీ విప్లవాత్మక అవభివృద్ధి సాధించింది. వసతి గృహాలను, విభాగ భవనాలను ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దారు. వీసీ ప్రసాదరెడ్డి సార్ సారథ్యంలో రానున్న రోజుల్లో ఏయూ మరింత అభివృద్ధి సాధిస్తుందని మా నమ్మకం. ఎంతో మంది విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు వీసీ సార్ బాటలు వేస్తారు. వర్సిటీని అద్భుతంగా తీర్చిదిద్దుతారు.



**- దీపికా, ఏయూ ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాల**

## ఏయూ చదువు ఆనందాన్నిచ్చింది

నేను తమిళనాడు నుంచి వచ్చి ఆంధ్రవిశ్వద్యాలయంలో చదువుకోవడం జరుగుతోంది. ఏయూలో విద్యార్థుల భద్రత, సదుపాయాలు బాగున్నాయి. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సార్ స్టార్టప్, ఇన్నోవేషన్ కల్చర్, ప్లెస్‌మెంట్ సెల్స్ ద్వారా విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ అవకాశాలలే లక్ష్యంగా సేవలు అందిస్తున్నారు. నాక్‌లో వర్సిటీ ఏ ప్లస్ ప్లస్ ర్యాంకు సాధించడం గర్వకారణం. ఏయూలో ఉన్న ఫెసిలిటీస్ ఎక్కడా లేవు. మంచి సదుపాయాలు, విజనరీ అడ్మినిస్ట్రేషన్ ఉన్న వర్సిటీలో చదవడం ఆనందంగా ఉంది.



**- ఆశ,**
**ఏయూ సైన్స్ కళాశాల**

## విద్యార్థులతోనే అన్ని ఆవిష్కరణలు

నేను ఏయూ న్యాయ కళాశాలలో భారతరాజ్యాంగాన్ని అభ్యసించడం ఆనందంగా ఉంది. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సార్ విద్యార్థులను ప్రోత్సహించడంలో ఎప్పుడు ముందుంటారు. ఫంక్షన్లు, ఆవిష్కరణల సమయంలో ఆయన విద్యార్థులకు ప్రధాన్యమిస్తారు. వారిలో స్ఫూర్తినింపే విధంగా ఆవిష్కరణలు, జ్యోతి ప్రజ్వాలనలు విద్యార్థులతో చేయిస్తారు. అది నాకు చాలా నచ్చింది. సెంట్రల్ వర్సిటీలకు దీటుగా ఏయూను అభివృద్ధి చేశారు.



**- హర్షిత,**
**ఏయూ న్యాయ కళాశాల**

## ఇనోవేటివ్ థికింగ్ వైపు ప్రోత్సాహం

గత 15 ఏళ్లుగా నేను ఏయూను చూస్తున్నాను. అయితే గత నాలుగేళ్లలో వర్సిటీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. పెద్ద ఎత్తున వర్సిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అభివృద్ధి చేశారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఆధునాతన భవనాలను నిర్మించారు. విద్యార్థులను ఇనోవేటీవ్ థికింగ్ వైపు నడిపించే దిశగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి నిత్యం ప్రోత్సహిస్తున్నారు. ఇందులో భాగంగానే ఏయూలో స్టార్టప్ కల్చర్ అభివృద్ధి చేశారు. ఇనోవేషన్ సెల్, టీకామ్–ఈ ద్వారా ఆవిష్కరణలు, పరిశోధన లను ప్రోత్సహిస్తున్నారు.



**- వర్షిని,**
**ఏయూ ఇంజినీరింగ్ కళాశాల**

## కార్పోరేట్‌కు దీటైన

# ఏయూ అభివృద్ధే లక్ష్యం

**కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమని రుజువు చేశాం**

**నాక్ ర్యాంకింగ్‌లో ఏయూ దేశంలో 2వ స్థానంలో నిలిపాం**

**2వ సారి వీసీగా అవకాశమిచ్చిన సీఎం జగన్‌కు కృతజ్ఞతలు**

**బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**

**వర్సిటీ ఉద్యోగుల పనితీరుపై హర్షం**



**ఏయూ న్యూస్, జనవరి:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతిగా ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండవ సారి ఆయనను వీసీగా నియమిస్తూ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ఏయూ పరిపాలనా భవనానికి చేరుకున్న ఆయనకు రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, రెక్టార్ ఆచార్య సమత, ఏయూ క్యాంపస్ కళాశాలల ప్రిన్సిపల్స్, ఉన్నతాధికారులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏయూలో చదువుకుంటున్న విదేశీ, స్వదేశీ విద్యార్థులు సైతం ఆచార్య ప్రసాదరెడ్డికి రోజాపూలు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపి వారి ఆనందాన్ని, సంతోషాన్ని వ్యక్తం చేశారు. వీసీగా ఆచార్య ప్రసాదరెడ్డిని 2వసారి నియమించడంపై హర్షం వ్యక్తం చేస్తూ థ్యాంకు సీఎం సార్ అంటూ పెద్ద ఎత్తున ప్లకార్డులు ప్రదర్శించారు. అనంతరం వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఎన్‌సిసి విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించారు. వర్సిటీ వ్యవస్థాపక ఉపకులపతి సర్ కట్టమంచి రామలింగారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం తన కార్యాలయానికి చేరుకొని బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధించగలమని ఏయూ అడ్మినిస్ట్రేషన్ రుజువు చేసిందన్నారు. వందలాది మంది విద్యార్థులు చూపిన ప్రేమ, అభిమానం తనకు ఎంతో సంతృప్తినిచ్చాయన్నారు. గత నాలుగున్నర ఏళ్లుగా పడ్డ కష్టం, చేసిన అభివృద్ధిని గుర్తించి, ప్రశంసించే తత్వం వారిలో ఉండటం ఆశ్చర్యపరచిందన్నారు.



ఏయూ సాధించిన నాక్ ఏ ప్లస్ ప్లస్ ర్యాంక్ (3.74 సిజిపిఏ) అభివృద్ధికి నిదర్శనమన్నారు. నాక్ ర్యాంకింగ్‌లో ఏయూ దేశంలోనే 2వ స్థానంలో నిలచిందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటైన ఏయూ అభివృద్ధే తన లక్ష్యం అన్నారు. ఆ దిశగానే గత నాలుగున్నర సంవత్సరాల కాలంలో ఏయూను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులు, ఉద్యోగుల్లో కమశిక్షణ పెంపొందిస్తూ, గాడితప్పిన వ్యవస్థను చక్కదిద్దామన్నారు. ఈ ప్రక్రియలో సిబ్బంది పనితీరు, నిబద్ధత తనకు ఎంతో సంతృప్తినిచ్చాయన్నారు. ఇప్పటికే ఏయూ ఒక నూతన శిఖరాన్ని చేరుకుందని, దీనిని నిలుపుకుంటూ మరింత ఉన్నతంగా వర్సిటీ ఎదగాల్సిన అవసరం ఉందని వీసీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రతిష్ట పెంచడంతో పాటు అభివృద్ధికి కొలమానంగా ఏయూను నిలపడానికి పనిచేయనున్నట్లు తెలిపారు. ఏయూ అభివృద్ధికి ప్రస్తుత, పూర్వవిద్యార్థులతో పాటు ఉద్యోగులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పరిశ్రమల భాగస్వామ్యం అవసరమన్నారు.

## ఘనంగా శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తాం

ఆంధ్రవిశ్వవిద్యాలయం 2025-26లో శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని వీసీ వెల్లడించారు. ప్రారంభోత్సవ, ముగింపు వేడుకలకు దేశ ప్రధాని, రాష్ట్రపతులను ఆహ్వానించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ప్రతీ నెల ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించే విధంగా ప్రణాళిక చేస్తామన్నారు. దీనికి సంబంధించిన కమిటీని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో పూర్వ వీసీ ఆచార్య బీల సత్యనారాయణ, పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య జి.సుబ్రహ్మణ్యంలతో పాటు పలువురు సీనియర్ ఆచార్యులు భాగస్వాములవుతారన్నారు. గ్లోబల్ డెస్టినేషన్ ఫర్ ఎడ్యుకేషన్‌గా భారత్‌ని నిలపాలని ప్రధాని మోదీ ఆశిస్తున్నారన్నారు. ప్రధాని చెప్పిన విధంగా దేశానికి



అమృత్‌కాల్ నడుస్తోందని, ఏయూకు సైతం అమృత్ కాల్ నడుస్తోందని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో అందరికీ సమాన భాగస్వామ్యం కల్పిస్తూ వర్సిటీని సమగ్రంగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

రూసా 3లో భాగంగా మెరుగైన నిధులను ఏయూ సాధిస్తుందన్నారు. ప్రస్తుతం సాధించిన నాక్ స్కోర్‌తో ఏయూ విదేశాలలో సైతం తమ కేంద్రాలను ప్రారంభించే అవకాశం ఉందన్నారు. విశ్వవిద్యాలయం అభివృద్ధిపైనే తన దృష్టి ఉంటుందన్నారు. విలేకరులు అడిగిన రాజకీయ ప్రవేశం ఉంటుందా అన్న... ప్రశ్నకు సమాధానమిస్తూ తనకు విద్య బోధన అంటే ఇష్టమని, దీనికోసం సాఫ్ట్‌వేర్ రంగంలో ఎన్నో ఉన్నత అవకాశాలు వచ్చినా వదులుకున్నానన్నారు. వేలాది మంది విద్యార్థులను సాఫ్ట్‌వేర్ నిపుణులుగా అందించానన్నారు. వారి సంతోషం, అభివృద్ధి తనకు ఎంతో విలువైన సంపదగా నిలుస్తాయన్నారు. మరో ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహనరెడ్డి అంటే తనకు ఎంతో ఇష్టమన్నారు. కష్టాలకు కృంగిపోకుండా ఎదురొడ్డి పోరాడాలి, లక్ష్యాన్ని సాధించాలి అనడానికి ఆయన ప్రత్యక్ష నిదర్శనమన్నారు. రాజకీయ నాయకులతో తాను సన్నిహితంగా ఉండటానికి కారణం వారి సహకారంతో ఏయూ అభివృద్ధికి బాటలు వేయడమేనన్నారు. ఏయూ భూముల పరిరక్షణకు, మైదానాలను అభివృద్ధివి కొందరు నాయకుల సహకారంతోనే సాధ్యపడిందని గుర్తుచేశారు. తనకు రాజకీయాలలో వెళ్లాలనే ఆలోచన లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com




చారిత్రాత్మక ఆంధ్రవిశ్వవిద్యాలయానికి మరోసారి వీసీగా ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి నియమితులు కావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వర్సిటీ, విశాఖ నగర విద్యావేత్తలు, మేధావులు అభినందనలు తెలిపారు. ఇటీవల ఆచార్య ప్రసాదరెడ్డి వీసీగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ వర్గాలు పెద్ద ఎత్తున ఆయనకు అభినందనలు తెలిపాయి. ప్రస్తుత, పూర్వ విద్యార్థులు, ఆచార్యులు, విద్యావేత్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వీసీగా ప్రసాదరెడ్డి నియామకంతో గత నాలుగేళ్ల మాదిరిగానే ఏయూ సర్వముఖాభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు.





























చారిత్రాత్మక ఆంధ్రవిశ్వవిద్యాలయానికి మరోసారి వీసీగా ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి నియమితులు కావడంపై సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వర్సిటీ, విశాఖ నగర విద్యావేత్తలు, మేధావులు అభినందనలు తెలిపారు. ఇటీవల ఆచార్య ప్రసాదరెడ్డి వీసీగా బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వర్సిటీ వర్గాలు పెద్ద ఎత్తున ఆయనకు అభినందనలు తెలిపాయి. ప్రస్తుత, పూర్వ విద్యార్థులు, ఆచార్యులు, విద్యావేత్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వీసీగా ప్రసాదరెడ్డి నియామకంతో గత నాలుగేళ్ల మాదిరిగానే ఏయూ సర్వముఖాభివృద్ధి సాధిస్తుందని ఆకాంక్షించారు.



















































# మహనీయులను స్మరించుకుంటూ...



ఆంధ్రవిశ్వదవిద్యాలయం వీసీగా 2వ సారి నియమితులైన ఆచార్య ప్రసాదరెడ్డి వర్సిటీలోని మహనీయుల విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించారు. వీసీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వర్సిటీ ప్రాంగణంలోని మహాత్మ జ్యోతిరావు పూలే, మహత్మాగాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్‌రావమ్, ఆంధవిశ్వవిద్యాలయం వ్యవస్థాపకుడు ఆచార్య కట్టమంచి రామలింగారెడ్డి, స్వర్గీయ వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాల వద్దకు వెళ్లి నివాళులర్పించారు. ఆయా మహనీయుల స్ఫూర్తితో వర్సిటీ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. గత నాలుగేళ్లు వర్సిటీ అభివృద్ధికి చేస్తున్న కృషిలో ఉద్యోగులు, ఆచార్యులు భాగస్వాములయ్యారన్నారు. ఇదే స్ఫూర్తితో అందరినీ సమన్వయం చేస్తూ, సామాజిక చైనత్యం తీసుకొస్తూ వర్సిటీ సర్వముఖాభివృద్ధికి కృషి చేయనున్నట్లు ఆచార్య ప్రసాదరెడ్డి వెల్లడించారు. రిజిస్ట్రార్ ఆచార్య జేవమ్స్ స్టీఫెన్‌తో పాటు పలువురు వర్సిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.











Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422